News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :148 | ఖమ్మం | సోమవారం, జూలై 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# చకచకా నిర్మాణ పనులు



- చకచకా 2 భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు
- పూర్తైతే గంట ప్రయాణం 15 నిమిషాల్లోనే
- హైదరాబాద్‌లో తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు
- వేగంగా సాగుతున్న కారిడార్ల నిర్మాణం
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న హెచ్ఎండీఏ అధికారులు
- రెండేళ్లలో నిర్మాణాలు పూర్తిచేస్తామని వెల్లడి
- పూర్తయితే ఉత్తర జిల్లాలకు వేగంగా ప్రయాణం



## అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

- అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు
- బీజేపీ- ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- ప్రతిపక్ష నేతల్ని విచారించాలని డిమాండ్ చేస్తున్న వీహెచ్‌పీ

# రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి

## హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కేంద్రమంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి లేఖలు

- గత సమావేశాల్లోని నిర్ణయాలు అమలు కావడం లేదు
- కేంద్రమంత్రులకు రేవంత్ మరోసారి లేఖలు
- గత నెలలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదన్న సీఎం
- వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి
- మెట్రో మొదటి దశ టేకోవర్, రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి
- మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు విస్తరణను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్

మెట్రో రైల్ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖలు రాశారు. గత నెలలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదన్నారు. మెట్రో రైలుపై అధ్యయన బాధ్యతలు ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని సీఎం కోరారు. షరతులు, విధివిధానాలు వెంటనే ఖరారు చేయాలన్నారు. మెట్రో మొదటి దశ టేకోవర్, రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయని, వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి లేఖల్లో కోరారు. మెట్రో రైలు వివరాలు 2లో..

## వర్షాకాల వ్యాధుల నివారణకు
# సీఎంసీ సరికొత్త పద్ధతి

- నాలుగంచెల ప్రణాళికతో ప్రత్యేక యూనిట్
- సైబరాబాద్‌లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక ప్రణాళికలు
- మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్పొరేషన్
- ఐదు సూత్రాల కార్యాచరణతో ప్రణాళికల అమలు
- క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేసేలా సన్నాహాలు



హైదరాబాద్

వర్షాకాలం వచ్చిందంటే చాలు దోమల ఉద్ధృతి, కలుషిత నీటి ద్వారా రకరకాల వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలోని తేమ వల్ల హానికారక క్రిములు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన వ్యాధి నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో అంటువ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం చాలా ఎక్కువ. వీటిని నివారించేందుకు ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతూ వస్తున్నాయి. తాజాగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అడ్డుకోవడానికి సరికొత్త వ్యూహంతో ముందుకు వచ్చింది. ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయంగా మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) ను సీఎంసీ అందుబాటులోకి తెచ్చింది. ఈ యూనిట్ నిరంతరం పనిచేస్తూ వ్యాధుల ముప్పును ముందుగానే గుర్తించి తగిన నివారణ చర్యలు వివరాలు 2లో..



## రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

- రామాలయ విరాళాల చోరీపై మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఈ దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలని డిమాండ్
- రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ మతాన్ని వాడుకుంటుంది
- ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోంది

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

- సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత
- హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు
- తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం






## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం..

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి
- తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన



# రైతుల్లో ఎల్‌నినో టెన్షన్

- నేటితో ముగుస్తున్న ఆరుద్ర కార్తె..
- ఇప్పటివరకు కేవలం 1.94 లక్షల ఎకరాల్లోనే వరిసాగు
- ఇతర పంటలు కూడా అంతంత మాత్రమే
- బావులు, బోర్ల కిందే వరి సాగు.. చెరువులు,కాలువల కింద కదలని నాగళ్లు

హైదరాబాద్

ఖరీఫ్ సీజన్‌కు అత్యంత కీలకంగా భావించే ఆరుద్ర కార్తె ఆదివారంతో ముగుస్తున్నా.. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. వర్షాలు ఓ మోస్తరులో కూడా కురవకపోవడంతో రైతులు వరి నారుమళ్లను సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. కొన్ని జిల్లాల్లో వర్షాలు కురిసినా... అవి సాగుకు సరిపోక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బావులు, బోర్ల కింద నీటి సౌకర్యం ఉన్న రైతులు మాత్రమే నార్లు పోస్తుండగా, వర్షాధార రైతులు ఇంకా ఎదురుచూపులకే పరిమితమయ్యారు. సాధారణంగా ఆరుద్ర కార్తెలోనే వరి నార్లు వేయడం, నాట్లు ప్రారంభించడం జరుగుతుంది. ఆరుద్ర దాటితే 'కాలం ఎత్తిపోయింది'అనే మాట ఉత్తర తెలంగాణలో ఎక్కువగా వినబడుతుంది. గత సంవత్సరం కూడా వర్షాలు ఆలస్యంగా కురవడంతో జూలై మొదటి వారం తరువాతే వరి నార్లు పోసే ప్రక్రియ వేగం అందుకోగా, ఈసారి మాత్రం ఆ జాడ కనిపించడం లేదు. నార్లు వివరాలు 2లో..



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

- బీజేపీ కంచుకోట నుంచి పోటీ
- బీహార్ బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీకి దిగుతున్న ప్రశాంత్ కిశోర్
- దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం ఇది
- కిశోర్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, ఆర్జేడీ నిర్ణయంపై ఉత్కంఠ
- జూలై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు

# చకచకా నిర్మాణ పనులు



ప్రస్తుతం సుదూర ప్రాంతాల నుంచి హైదరాబాద్? మహా నగర శివార్లను చేరుకోవడం ఒక ఎత్తయితే, అక్కడి నుంచి ప్రధాన ప్రాంతాలకు వెళ్లేందుకు ట్రాఫిక్ కారణంగా మరింత క్లిష్టంగా ఉంటోంది. ఇక ఉదయం, సాయంత్రం పీక్? అవర్స్??లో ఐదారు కిలోమీటర్లకు గంట నుంచి గంటన్నర వరకు ట్రాఫిక్?లో నిరీక్షించాల్సిందే. కొద్ది రోజుల్లో ఈ కష్టాలు తగ్గడంతో పాటు తెలంగాణలోని ఉత్తర జిల్లా ప్రాంతాలకు ప్రయాణం కూడా వేగవంతం కానుంది. దీనికోసం సర్కారు చేపట్టిన రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు మొదలై, చకచకా సాగుతున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు**

ప్రస్తుతం ఉత్తర జిల్లాల నుంచి హైదరాబాద్ శివార్ల వరకు సాఫీగా ప్రయాణిస్తున్నా, అక్కడి నుంచి శామీర్?పేట, హకీంపేట మీదుగా సికింద్రాబాద్? వెళ్లే ప్రయాణికులు పీక్? అవర్?లో ట్రాఫిక్ వల్ల నరకం చూస్తున్నారు. ఈ రెండు కారిడార్ల నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్? సమస్యలు తీరనున్నాయి. వీటికి సంబంధించిన పనులు ఇటీవల ప్రారంభం కాగా, హెచ్?ఎండీఏ కమిషనర్? సర్ఫరాజ్? ఆదేశాల మేరకు అధికారుల బృందం మీడియాతో కలిసి పనులను పరిశీలించింది.

**సుమారు 45 నిమిషాల సమయం ఆదా**

హెచ్ఎండీఏ అధికారులు ఆయా ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటూ ఆదేశించారు. ఈ రెండు కారిడార్లను పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకొస్తే దాదాపు 45 నిమిషాల నుంచి గంట పట్టే ప్రయాణ సమయం, 10 నుంచి 15 నిమిషాలకు తగ్గనుంది. శామీర్?పేట చుట్టపక్కల ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో ఈ ప్రాజెక్టులు శామీర్‌పేట్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ ప్రాంతాలకు గేమ్ ఛేంజర్లుగా నిలుస్తాయని అధికారులు చెబుతున్నారు. 600 మీటర్ల సొరంగ మార్గం : ఓ కారిడార్? నిర్మాణాన్ని రద్దీగా ఉండే ప్యారడైజ్? జంక్షన్?ను మొదలుకొని బాలంరాయ్ జంక్షన్?, రాజీవ్?గాంధీ విగ్రహ కూడలి, బేగంపేట రన్?వే ఏరియా, బోయిన?పల్లి చెక్?పోస్టు, డెయిరీఫాం దాకా మొత్తం 5.3 కి.మీ చేపట్టారు. ఇందులో 4.6 కి.మీ వరకు ఎలివేటెడ్ కారిడార్, బేగంపేట ఎయిర్?పోర్టు రన్?వే, విమానాల రాకపోకలకు అంతరాయం కలగకుండా 600 మీటర్ల మేర అండర్? టన్నెల్ మార్గం కూడా ఉంది. సొరంగ మార్గానికి సంబంధించి ప్రస్తుతం శరవేగంగా పిల్లర్ల నిర్మాణం సాగుతోంది. ఇప్పటికే 20 పిల్లర్లు, 6 వయోడక్ట్?ల పనులు జరుగుతున్నాయి. బేగంపేట ఎయిర్?పోర్టు దగ్గర భూగర్భ సొరంగ మార్గం పనులు చేపట్టేందుకు బాలంరాయ్? దగ్గర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులన్నీ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ కారిడార్ కోసం భూసేకరణ సహా మొత్తం రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తోంది.

**1.3 కి.మీల ఓపెన్ అండర్ పాస్ నిర్మాణం**

ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు 18.14 కి.మీ.ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించిన పనులు త్వరలో ఊపందుకోనున్నాయి. దీనిని తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానిస్తారు. ఇందులో 1.3 కి.మీ.ల ఓపెన్ అండర్‌పాస్ రానుంది. ఇది టివోలీ జంక్షన్, జనరల్ చౌదరి రోడ్డు, సికింద్రాబాద్ క్లబ్ జంక్షన్, విక్రంపురి వరకు కొనసాగుతుంది.

**హకీంపేట దగ్గరా ఓ అండర్ టన్నెల్**

అండర్‌పాస్‌కు రెండు వైపులా రెండు లేన్ల సర్వీసు రోడ్లు రానున్నాయి. ఈ అండర్?పాస్? రోడ్డు ముగిసిన దగ్గర నుంచి మళ్లీ ఫ్లైఓవర్? ప్రారంభం కానుంది. హకీంపేట విమానాశ్రయం వద్ద కూడా 400 మీటర్ల సొరంగ మార్గం, తూంకుంట దగ్గర వెహిక్యులర్ అండర్?పాస్ (వీయూపీ)ని నిర్మించనున్నారు. ఈ కారిడార్?ను కూడా రెండు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు అంటున్నారు. రూ.4,263 కోట్లు వెచ్చించి ఈ కారిడార్?ను నిర్మించనున్నారు.

# కేసీఆర్‌పై కక్షతోనే రైతులకు గోస

**కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ప్రారంభించకపోతే కన్నెపల్లి ముట్టడి**
**60 వేల మంది రైతులతో గేట్లు తెరుస్తాం..**
**ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అల్టిమేటం**
**కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శన..ప్రభుత్వ తీరుపై ఆగ్రహం**



**వరంగల్:** కేసీఆర్‌పై రాజకీయ కక్షతో తెలంగాణ రైతులను ఈ ప్రభుత్వం గోస పెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండిపడ్డారు. తెలంగాణకు వరప్రదాయిని లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి శనిలా దాపురించారని ధ్వజమెత్తారు. ఓ వైపు ఎల్‌నినోతో 26 జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొంటే.. మరోవైపు 98 వేల క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తుంటే ముఖ్యమంత్రి సిగ్గులేకుండా.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పంప్‌హౌస్‌లు ప్రారంభించకపోతే 60 వేల మంది రైతులతో కన్నెపల్లి పంప్‌హౌస్ ముట్టడించి గేట్లు తెరుస్తామని హెచ్చరించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**కాళేశ్వరం రైతుల ఆత్మహత్యలు ఆపింది..**

రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే కన్నెపల్లి పంప్‌హౌస్‌లను నిలిపివేశారు. మేడిగడ్డ బరాజ్ అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి మేలు జరిగింది. రైతు ఆత్మహత్యలను ఆపింది. భూముల విలువ, తెలంగాణ రైతు విలువ పెంచింది. కానీ ముఖ్యమంత్రి దు?ష్ప్రచారం చేస్తున్నారు. ప్రాజెక్టు రూ.94 వేల కోట్లు అయితే, రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందంటూ స్వయానా ముఖ్యమంత్రి మామే అన్నారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డైలాగులు చెప్పారు. 2014 కంటే ముందు మీరే ఉన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. 2014 కంటే ముందు రికార్డు స్థాయిలో పంటలు ఎందుకు పండలేదు? ఉత్తమ్‌కుమార్.. మీ శ్రీమతి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గంలో కాకతీయ కెనాల్‌లో ఎప్పుడైనా నీళ్లు ఉన్నాయా?..' అని కేటీఆర్ ప్రశ్నించారు.

**నీళ్లిస్తే యూరియా ఇవ్వాల్సి వస్తుందనే..**

'కాళేశ్వరం ద్వారా ఇప్పుడు నీళ్లిస్తే యూరియా ఇవ్వాలన్న భయంతోనే రేవంత్ ఇలా చేస్తున్నారు. అంతేకాదు నీళ్లిస్తే పంటలు పండుతాయి. పంట పండితే బోనస్ అడుగుతారు. ఆ పంట మళ్ళీ కొనాలి. కాబట్టే నీళ్లు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వెళుతున్నారు. కాళేశ్వరం రాష్ట్రానికి కేసీఆర్ ఇచ్చిన ఒక అద్భుత వరం. రాష్ట్రానికి పట్టిన శని రేవంత్‌రెడ్డి అని జగిత్యాల సభలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పారు. ఒక వారం పాటు కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు అప్పజెప్పండి. మొత్తం తెలంగాణ నిండా నీటిని పారించే బాధ్యత మాది. కన్నెపల్లి నుంచి రోజుకు దాదాపు రెండు టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. ట్యాంక్‌బండ్ కెపాసిటీ ఒక టీఎంసీ, హుస్సేన్‌సాగర్ కెపాసిటీ ఒక టీఎంసీ. రెండు హుస్సేన్‌సాగర్‌లను లిఫ్ట్ చేసే కెపాసిటీ కాళేశ్వరం మోటార్లకు ఉంది..' అని కేటీఆర్ చెప్పారు.

**పోలీసుల తీరుపై ఆగ్రహం**

'హైదరాబాద్ నుంచి కన్నెపల్లికి నాలుగు గంటల్లో చేరాల్సిన మా బృందం, పోలీసులు విధించిన ఆంక్షల కారణంగా ఏడు గంటలు ప్రయాణించాల్సి వచ్చింది. పెంబర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల, భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్ తదితర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అడుగడుగునా అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టు చేశారు..' అని కేటీఆర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీలు మలోత్ కవిత, వినోద్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, దాస్యం వినయ్‌భాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, విద్యాసాగర్‌రావు, జీవన్‌రెడ్డి, రాజయ్య, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి, సుంకె రవిశంకర్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఏనుగుల రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందని వేతనాలు



**హైదరాబాద్:** జూలై నెల 5వ తేదీ వచ్చినా పలు ప్రభుత్వ విభాగాల్లోని మెజారిటీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇంకా వేతనాలు అందలేదు. ఈ నెల ఒకటో తేదీన కొన్ని ప్రభుత్వ శాఖల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించినప్పటికీ.. చాలా విభాగాల్లో మాత్రం వేతనాలు అందలేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన చెల్లింపులకు సంబంధించిన బిల్లులు రూపొందించకపోవడం, వాటిని సకాలంలో సంబంధిత ట్రెజరీ కార్యాలయాలు, పే అండ్ అకౌంట్స్ విభాగాలకు సమర్పించకపోవడంతో వేతన చెల్లింపులు నిలిచిపోయాయి.

**పలు శాఖల ఉద్యోగులకు నిరాశ**

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక ప్రాతిపదికన దాదాపు 5 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొన్నేళ్లుగా ప్రతి నెలా 5వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య వేతన చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని విభాగాల్లో నెలల తరబడి వేతన చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. దీనివల్ల ఉద్యోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో.. ఈ అంశాన్ని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాయి. దీంతో ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి.. ఇకపై అందరికీ ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. పలు ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిరాశ తప్పలేదు. దాదాపు సగం మంది ఉద్యోగులకు 4వ తేదీ సాయంత్రం వరకు వేతనాలు అందలేదని అంచనా. పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ మోడల్ స్కూల్స్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కాకతీయ మెడికల్ కాలేజీ, వరంగల్ ఈఎస్ఐ డిస్పెన్సరీ, అటవీ శాఖ, లైబ్రరీ శాఖ, మైనింగ్ శాఖ, ఎస్ఆర్ఆర్ఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, సాంకేతిక విద్యాశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, బీసీ గురుకులాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, పలు మున్సిపాలిటీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, విజయా డెయిరీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు, పోలీస్ శాఖ, భూగర్భ జలవనరుల శాఖ, జలమండలి బిల్ కలెక్టర్లు, అన్ని జిల్లా కలెక్టరేట్లలో పనిచేస్తున్న హౌస్‌కీపింగ్ సిబ్బంది, చెక్ పేమెంట్ విధానంలో పనిచేస్తున్నవారు, 104 డ్రైవర్లు, ఆపరేటర్లు, పశుసంవర్థక శాఖ, ఈఎస్ఐ నాచారం, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శనివారం సాయంత్రం వరకు వేతనాలు అందలేదు.

## వర్షాకాల వ్యాధుల నివారణకు సీఎంసీ సరికొత్త పద్ధతి



-మొదటిపేజీ తరువాయి

చేపడుతుంది. సీఎంసీ కమిషనర్ పర్యవేక్షణలో ఈ యూనిట్ కార్యకలాపాలు సాగనున్నాయి. నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ కమిషనర్ వ్యవహరిస్తారు. రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు ఉంటారు.

**నాలుగు అంచెల్లో ప్రణాళికలు అమలు**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడినుంచైనా వ్యాధుల వ్యాప్తి గురించి సమాచారం అందినా వెంటనే స్పందించడానికి ఈ యూనిట్‌ను నాలుగు అంచెల్లో అమల్లో చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఆసుపత్రులు, ప్రజల నుంచి వ్యాధుల వ్యాప్తికి సంబంధించిన ఫిర్యాదులు, సమాచారం సేకరించడానికి నిరంతర కంట్రోల్ రూమ్‌తో పాటు హెల్ప్‌లైన్ పని చేస్తుంది. పరిణామాలను మున్సిపల్, వైద్య బృందాలు వెంటనే కంట్రోల్? రూమ్?కు తెలియజేస్తాయి. అందిన సమాచారాన్ని ఉన్నతాధికారుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది. వ్యాధి వ్యాప్తి ద్వారా ముప్పు వాటిల్లే అవకాశముందని తేలితే ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్ఆర్‌టీ)లు వెంటనే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపడతాయి. ఎంఎస్‌యూ ఐదు ప్రధాన సూత్రాల కార్యాచరణ ద్వారా తన బాధ్యతలను నిర్వర్తించాలని భావించింది. ఆధునిక సాంకేతికత సాయంతో అంటు వ్యాధుల వ్యాప్తిని నిరంతరం ట్రాక్ చేసి, మహమ్మారిగా వ్యాప్తి చెందక ముందే గుర్తించడం. క్షేత్రస్థాయి ద్వారా అందిన ఆరోగ్య సమాచారాన్ని క్రోడీకరించి, తగిన ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేయడం. అత్యంత ప్రమాదం పొంచి ఉన్నట్లు భావించే ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు చేయడం. నివారణ చర్యలను వేగవంతం చేయడానికి వైద్య, మున్సిపల్ విభాగాల క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పనిచేయడం. ప్రజలను వ్యాధి నుంచి అప్రమత్తంగా ఉంచడానికి నిరంతరం తగు హెచ్చరికలు జారీ చేయడం. సీజనల్ వ్యాధులపై సీఎంసీ ప్రత్యేక నిఘా : వర్షాకాలంలో ప్రజలను ఎక్కువగా వేధించే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, లెప్టోస్పిరోసిస్ ఇతర నీటి ద్వారా వ్యాపించే వ్యాధులపై ఎంఎస్‌యూ ప్రధానంగా ప్రత్యేక నిఘా ఉంచనుంది. దోమల నివారణ, సీజనల్ వ్యాధుల సమాచారం ఇవ్వడానికి ప్రజలు 0402111 1111 అనే హెల్ప్‌లైన్ నంబరును సంప్రదించవచ్చు. ఈ కొత్త యూనిట్ ఏర్పాటుతో వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తి నియంత్రణలో సీఎంసీ సమర్థవంతంగా వ్యవహరించే అవకాశముంది. ప్రజలు కూడా సహకరిస్తే ఈ ప్రయత్నం మరింత సఫలం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే**

వాతావరణంలో మార్పుల వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ సమస్యలు రావడం సహజం. అయితే, శ్వాసకోస వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు చెబుతున్నారు. శుద్ధి చేసిన నీరు లేదా కాచి చల్లార్చిన నీటిని తాగాలి. రోగనిరోధక శక్తిని పెంచే 'సి' విటమిన్ అధికంగా ఉండే పండ్లు, డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. వాంతులు, జ్వరం, విరేచనాలు అవుతున్నాయంటే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

## రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ఇది వరకే పలుమార్లు లేఖలు రాశారు. తెలంగాణలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కొద్దిరోజుల క్రితమే దిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు విస్తరణను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికి కేంద్రం సహాయం అవసరమని సీఎం వివరించినట్టు సమాచారం. మెట్రో విస్తరణకు నోచుకోకపోవడంతో హైదరాబాద్‌లో నగరంలో ఎదురవుతున్న ఇబ్బందులను కేంద్రమంత్రి దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు. విస్తరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పిన సీఎం, దీనికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రావాల్సిన రుణాన్ని త్వరగా విడుదలయ్యేలా చొరవ చూపాలని కోరారు. భేటీ సందర్భంగా ఈ ప్రాజెక్టు చుట్టూ ఏర్పడిన రాజకీయ అంశాలు సైతం చర్చకు వచ్చినట్లు తెలిసింది. దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో మెట్రో రెండో దశ అనుమతులపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించిన పలు అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అయితే మెట్రో అంశం రైల్వే శాఖ పరిధిలోనిది కానందున కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో తాను మాట్లాడతానని హామీ ఇవ్వడంతో పాటు వెంటనే ఆ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.

## రైతుల్లో ఎల్‌నినో టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

పోయకపోయినా, దుక్కులు దున్ని పొలాల కోసం సిద్ధం చేసుకునే రైతులు ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ముందుగానే నార్లు పోసి వర్షాలు లేకపోతే మొత్తం పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉండటంతో చాలామంది రైతులు రిస్క్ తీసుకోవడం లేదు. కాలం ఎత్తిపోతే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి పెట్టే యోచనతో ఉన్నారు.

వరి 1.94 లక్షల ఎకరాల్లోనే..

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో 132 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో వరి 62.47 లక్షల ఎకరాల్లో సాగు కావలసి ఉండగా, ఇప్పటివరకు 1.93 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు కాగా.. గత ఏడాది ఇదే సమయానికి 5 లక్షల ఎకరాల్లో సాగైంది. వరి ఇప్పటివరకు ఉమ్మడి నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లోనే ఎక్కువగా సాగైనట్లు తెలుస్తోంది. ఈ ఖరీఫ్‌లో పత్తి 49 లక్షల ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 30 లక్షల ఎకరాల్లో సాగైంది. గత ఏడాది ఇదే సమయానికి 36,30,988 ఎకరాల్లో సాగైంది. వర్షాధారమైన పత్తికి ఎల్‌నినో దెబ్బ తగిలితే పెట్టిన పెట్టుబడి కూడా రాదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి, పత్తి పోగా మిగిలిన అక్కడక్కడా మొక్కజొన్న, సోయాబీన్, కంది తదితర పంటల సాగు కొనసాగుతోంది.

గోదావరి, ప్రాణహితపై ఆశలు

ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా ఇప్పటికే ప్రాణహిత నదిలోకి వరద వచ్చి చేరుతోంది. గోదావరికి కూడా ఇన్‌ఫ్లో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల కింద ఉన్న రైతుల్లో కొంత మేర ఆశలు మొలకెత్తుతున్నాయి. ప్రాణహితకు వరద పెరిగితే ఆ ప్రభావం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని ప్రాజెక్టులకు ఉపయోగపడే అవకాశం ఉంది. కృష్ణా పరీవాహక ప్రాంత రైతులు ఈసారి వరిపై ఆశలు వదిలేసుకునే పరిస్థితిలో ఉన్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం దృష్టి ఇప్పుడు రాబోయే రెండు వారాలపైనే నిలిచింది. ఈ సమయంలో విస్తృతంగా వర్షాలు కురిస్తేనే వరి నాట్లు ఊపందుకునే అవకాశం ఉంది. లేకపోతే ఖరీఫ్ సాగు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

# పంట విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా బుకింగ్ చేసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్.
- యూరియా బుకింగ్ యాప్‌లో సవరించిన మార్గదర్శకాలు నేటి నుంచి అమలు.
- రైతులు దశలవారీ బుకింగ్ విధానాన్ని అనుసరించాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 05,** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్లో పలు మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటన లో తెలిపారు. సవరించిన ఈ మార్గదర్శకాలు నేటి నుంచి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమల్లోకి వస్తాయని చెప్పారు.

యూరియా బుకింగ్‌ను పంట విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీ విధానంలో నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల వరకు సాగు చేసే రైతులు తమ పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుక్ చేసుకుని పొందవచ్చని అన్నారు . రెండు ఎకరాలకు పైగా ఐదు ఎకరాల వరకు సాగు చేసే రైతులు పంట అవసరానికి అనుగుణంగా యూరియాను రెండు విడతలుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేసే రైతులకు యూరియా మూడు విడతలుగా 40 శాతం, 30 శాతం, 30 శాతం నిష్పత్తిలో బుకింగ్ అయ్యే విధంగా యాప్‌లో మార్పులు చేసినట్లు తెలిపారు. రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీసం 20 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉండేలా నిబంధన అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం రూపొందించిన సవరించిన మార్గదర్శకాల ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి యూరియాను బుక్ చేసేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లాలో యూరియా ఎరువుల లభ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులందరికీ అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, రైతులందరూ యూరియా బుకింగ్ యాప్‌లో అమలులోకి వచ్చిన సవరించిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.



## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భవశీ, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలీ.

గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి



**సీకే న్యూస్ జూలై 5 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** జులై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావశీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, ధర్మసాగర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలి.

ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద, ఎం, ఎస్ ,పి ,జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో

ఎమ్మార్పిఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడమైనది.

నూతన గ్రామ కమిటి అధ్యక్షులు , నక్క ప్రవీణ్ మాదిగ, అధికార ప్రతినిధి , నమిండ్ల రేవంత్ మాదిగ, ఉపాధ్యక్షులు ,నక్క సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులు ,పోలుమారి మధుకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి, బొక్క విశ్వంత్ మాదిగ, ప్రచారకార్యదర్శి , నక్క పవన్ మాదిగ, సహాయ కార్యదర్శి ,బొక్క అశ్వంత్ మాదిగ, సహాయ కార్యదర్శి మేకల సునీల్ రాజు మాదిగకమిటి మెంబర్లు మాచెర్ల రాజు మాదిగ, కొట్టె రాజు మాదిగ, మాచెర్ల వంశీ మాదిగ, బొడ్డు ప్రశాంత్ మాదిగ, రాజరాపు రాములు, దేవర చరణ్, తదితరులను ఎన్నుకోవడం జరిగినది.

## నూతన గృహ ప్రధాన ద్వారం శుభకార్యానికి హాజరైన సర్పంచ్ దంపతులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన శ్రీ ఐతం కాటయ్య --శ్రీమతి మంగమ్మ దంపతుల నూతన గృహ ప్రధాన ద్వారం (దార్బంధం) శుభకార్యానికి తిరుమలాపురం గ్రామ సర్పంచ్ శ్రీ చాపలమడుగు వీరబాబు, ఆయన సతీమణి శ్రీమతి దీపిక హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ, నూతన గృహం ఆ కుటుంబానికి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శుభకార్యంలో పాల్గొని వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎం చర్చి పాస్టర్ బల్లి నాగరాజు , బిల్డర్ రాజేంద్రప్రసాద్, సుతారి మేస్త్రి, ఆ ఇంటి ఆడపడుచులు, , బంధుమిత్రులు, గ్రామస్థులు పాల్గొని ఐతం కాటయ్య--మంగమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాంధీనగర్ గ్రామంలో ముమ్మరంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూx=) ప్రక్రియ.. ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ద్వారా ఎన్యుమరేషన్ దరఖాస్తుల పూర్తి

హాజరైన గ్రామ కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇన్చార్జులు ఆలస్యం బసవయ్య, ఎస్.కే. కాసిం.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ దరఖాస్తులను స్వీకరించి పూర్తి చేసే ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బూత్ నంబర్లు 66, 68లకు చెందిన బూత్ లెవల్ అధికారులు (దీూాలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) శ్రీ వంగూరి రమేష్, శ్రీ ఆకార వెంకటేశ్వరరావులి

66 బిఎల్ఓ శ్రీమతి శెట్టి జయలక్ష్మి అంగన్వాడి టీచర్ 68 బిఎల్ఓ శ్రీ ఎం రవి ప్రసాద్ గ్రామపంచాయతీ సెక్రటరీ సమన్వయంతో దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేశారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారు.

ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకారం అందించారు. ముఖ్యంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆలస్యం బసవయ్య, శ్రీ ఎస్.కే. కాసిం, కాంగ్రెస్ నాయకుడు శ్రీ కొరపాటి రాము, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ బత్తుల కొండలతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఓటర్లకు అవసరమైన సూచనలు చేశారు.

## ముమ్మరంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూX=) ప్రక్రియ.. సీతంపేట, నాగులవంచ గ్రామాల్లో ఓటర్ మ్యాపింగ్ పరిశీలన.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని సీతంపేట, నాగులవంచ గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా జరుగుతున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను జోనల్ ఇన్చార్జీలు బందెల నాగార్జున, ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఇంటింటికి వెళ్లి బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఓటర్ల వివరాల సేకరణ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజలు కూడా బీఎల్‌ఓలకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.లి

ఈ పరిశీలన కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ కంచర్ల సైదులు, బీఎల్ఓలు,కాంగ్రెస్ నాయకులు ఆళ్ల పానకాలరావు,వేగ్గళం పాండురంగ చారి,కాటమనేని పుల్లయ్య జాల శ్రీనివాసరావు,కాంపాటి వెంకటేశ్వర్లు,నారపోగు యాకోబు,నారపోగు వెంకటేశ్వర్లు,బయ్యన నారాయణ, ఆళ్ల మాధవరావు,పోలూరి శ్రీనివాసరావు,తోటకూరి నాగేశ్వరావు, ఆళ్ల అజయ్,బ్రహ్మం, వీరబాబు, చేబ్రోలు నాగేశ్వరావు , నారపోగు కోటయ్య, జాన్ సామేలు,రాగ వెంకట్రావు,పూర్ణ, గోపి,బాబురావు,పణితి గోపి, పణితి కొండలు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.ద

## అంగరంగ వైభవంగా బొడ్రాయి తొమ్మిదో వార్షికోత్సవ ఉత్సవాలు

- మండల తహసిల్దార్ స్రవంతి



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి** సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి తొమ్మిదో వార్షికోత్సవ ఉత్సవాలు గ్రామస్తుల నడుమ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ స్రవంతి పాల్గొని గిరిజనులతో మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని గిరిజన సంబరాలు నిర్వహించితదనంతరం రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి సంబరాలు నిర్వహించారుగ్రామంలో మొదటగా మహిళలందరూ ప్రతి ఇంటి నుంచి బోనం రామాలయం కు తీసుకొచ్చి అక్కడి నుండి అందరూ కలిసి ఊరేగింపుగా శీతల పరమేశ్వరి బొడ్రాయి దగ్గరికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపుతో శీతల భవాని దగ్గర గిరిజన నృత్యం చేసుకుంటూ అమ్మవారి పాటలు పాడుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించారు గ్రామంలో పాడిపంటలు పశుసంపద చల్లగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించి తొలి బోనం సమర్పించారు గిరిజన తండాలలో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభదాయకం విషయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ రమేష్ ఉపసర్పంచ్ గౌతమి సుధాకర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలాహేమ్లా నాయక్ గ్రామ పెద్దలు మీసాల సైదా సంపూ వెంకట్రాం బోనాలకు పతి టీచర్ సైదా సుమన్ సందీప్ నాయక్ నరేందర్ నాయక్ బాలు నాయక్ రవీందర్ నాయక్ వీరేందర్ శీను రవీందర్ రాజు నాయక్ రూప్ సింగ్ రాశీకోటి రామాంజనేయులు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

జిల్లా కలెక్టర్ అంకిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 05,** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్

## చింతకాని గ్రామం లో ఇష్టారాజ్యంగా విద్యుత్ కోతలు..?

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్రంలో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండటంతో ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యుత్ కోతలపై సంబంధిత అధికారులను సంప్రదించిన పలువురు ప్రజలకు, "విద్యుత్ కోతల గురించి ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదు" అన్నట్లుగా విద్యుత్ శాఖ ఏఈ స్పందించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారి నుంచి ఇలాంటి నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు రావడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అంతరాయాలు కొంతవరకు సహజమైనప్పటికీ, నిర్వహణ పనులు లేదా ఇతర కారణాలతో విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వచ్చినప్పుడు ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వడం శాఖ బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంతో పాటు, విద్యుత్ కోతలకు గల కారణాలను పారదర్శకంగా వెల్లడించాలని, ఇకపై ఇష్టారాజ్యంగా విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పలు వివాహ శుభ కార్యాలకు నూతన గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలు బృందావనం గార్డెన్ నందు, కె. యస్ ఫంక్షన్ హాల్ లో రాంబాబు గౌడ్ కుమారుడు వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు

అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ నందు విశ్వ భారతి స్కూల్ కరస్పాండెంట్ ఓ కౌన్సిలర్ త్యాగరాజు గారి నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గారు

అదేవిధంగా గద్వాల జిల్లా కేంద్రంలోని సాయి కృప హాస్పిటల్ సమీపంలో వేదాంత అపార్ట్మెంట్ నందు ల్యాబ్ నరేష్ గారి నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గారు

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి,తుమ్మల నరసింహులు యాదవ్, నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, ఆలూరు రామయ్య శెట్టి రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, దౌలన్న, రామకృష్ణ శెట్టి, కిట్టు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో ూ×= అవగాహన కార్యక్రమం:

● బిఆర్ఎస్ నాయకులుపిల్లుట్ల రఘు



**చింతలపాలెం సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్న ఎర్రకుంట తండా గ్రామంలో నిర్వహించిన ూ×= అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లోట్ల రఘు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ూ×= ప్రక్రియపై ఎలాంటి సందేహాలు ఉన్నా ప్రజలు సంబంధిత బిఎల్‌వో,పార్టీ నాయకులను సంప్రదించి అవసరమైన సూచనలు, సహాయం పొందాలని సూచించారు. అలాగే ప్రతి అర్హుడూ ూ×= ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సామాజికసేవాకర్త దరావత్ నరసింహ బిఆర్ఎస్ పార్టీ వార్డ్ నెంబర్లు ఎల్ నాగరాజు బి కోటేశ్వరావు మరియు గ్రామ పెద్దలు హరిచంద్ర , బజారియ, శంకర్, గన్యా, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వెలిదండ--చిలుకూరు బీటీ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని

● ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్న వెలిదండ గ్రామం నుండి చిలుకూరు మండలానికి వెళ్లే బీటీ రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టి, రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోదాడ శాసనసభ సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి కి వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, వెలిదండ--చిలుకూరు మధ్య సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారి అధ్వాన్నంగా మారి గుంతలమయంగా ఉండటంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమస్యను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పలు వివాహ, శుభకర్యాలలో పాల్గొన్న బి. యస్.కేశవ్గ గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**
ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోనిలి
, నూతన గృహప్రవేశాలకు హాజరై పలు వివాహ వేడుకలో నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు

తదుపరి మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ననాటి మిత్రుడు టీచర్ విజయ్ భాస్కర్ గారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని బొకే మరియు శాలువతో సత్కరించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో:- మున్సిపల్ కౌన్సిలర్స్ పులిపాటివెంకటేష్. టీ నరసింహ. మోహన్ యాదవ్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తారి కిరణ్ కమ్మరి రాము రంజిత్ క్రాంతి మధు కుర్వరాముఅన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు బాసు హనుమంతు నాయుడు గారు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు....

వీరి వెంట,కౌన్సిలర్ దుబన్న,బీచుపల్లి, రాముడు,వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,శ్రీరాములు,నరసింహులు,కిష్టప్ప, హరి ,రాము,శ్రీనివాసులు,వెంకటేష్, గొనుపాడు రాము,రంగస్వామి,రవి నాయక్,ప్రహ్లాద్,వీరేష్, భాస్కర్, మహేందర్, నరేష్, హరికృష్ణ,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

# జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

● హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ




**సి కె న్యూస్ హైదరాబాద్:**జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హైబిట్స్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం

రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు.

రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా...

జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజేఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ... టి జే ఏ ను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు. టి జే ఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ... రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు.

ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి,

కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర

● మోడీ బిజెపి మాలల పట్ల చిన్నచూపు తగదు
● 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు
● ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలి
● విలేకరుల సమావేశంలో మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు
● డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని
మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచి వేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు. మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు. తప్ప జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం,కామా ప్రభాకర్, అమ్మడాల ఉపేంద్ర కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు

## తోమాలపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ అపహరణ



**పెబ్బేరు జూలై05 (సి కే న్యూస్)** గుర్తు తెలియని దుండగులు పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ను శనివారం రాత్రి అపహరించారు. తోమాలపల్లి గ్రామ సర్పంచ్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని అట్టి విషయంపై పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ షేక్ సిద్దిక్



**సికే న్యూస్ ప్రతినిధి రఘునాథపాలెం**: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారి దీవెనలతో పువ్వాడ నగర్ నగర్ గ్రామానికి విస్తృతంగా రోడ్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఒకటో వార్డులో సీసీ రోడ్లకు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ గారు మాట్లాడుతు రానున్న కాలం లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు దీవెనలతో గ్రామం అంత సీసీ రోడ్లు నిర్మిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబెర్స్ కొమ్ము రాంబాబు, శ్రీదేవి, గ్రామ పెద్దలు వడ్లకుంట శివ, కర్నె రాములు, నూతన్ ప్రసాద్, ఇస్మాయిల్, జరీన, జనార్దన్,సూరబోయిన వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశాలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
బాసు హనుమంతు నాయుడు గారు
ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో భాస్కర్ రెడ్డి గారి గృహప్రవేశానికి మరియు గద్వాల జిల్లా కేంద్రంలో కౌన్సిలర్ త్యాగరాజు గారి నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమలలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు....

అదే విధంగా,కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో పెద్దబుడ్డయ్యగాళ్ళ చంద్ర గారి నూతన గృహప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.....

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ నాయకులు,యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు....

## ప్రియదర్శిని మహిళ చేనేత సహకార సంఘం ఎన్నికైన అధ్యక్షురాలిని సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** నిన్న రాత్రి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రియదర్శిని మహిళా చేనేత సంఘం అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మావతి గారు గద్వాల ఎమ్మెల్యే దంపతులు శ్రీమతి శ్రీ బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు....

అదేవిధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు, డైరెక్టర్లను ఎమ్మెల్యే దంపతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్, నాయకులు మోసిన్, కుమార్ డైరెక్టర్లు, మత్క గౌరీ, కోట చంద్రకళ, బుదార్పు సత్యమ్మ, తిరుమల వేదవతి, కాంలే మాధవి, సఫారీ జయశ్రీ, చిలివేరి జయమ్మ, బిజ్జ సునీత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయం స్వామి దేవాలయంలో, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**

ఈరోజు గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమెహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు బొడ్రాయి ప్రతిష్టలు సందర్భంగా ఎమ్మెల్యే గారు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది .

అదేవిధంగా నందిన్నె ప్రకాష్ రావు స్వామి స్వగృహం నందు పీఠాధిపతి స్వామి వారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే గారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ

ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి గ్రామలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహం తో గ్రామ , అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు.

గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పం జరిగింది .

గ్రామంలోని రైతులకు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలి. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు.

హిందూ ధర్మాన్ని కాపాడాలి

హిందువునని గర్వించు హిందువుగా జీవించు ...

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్, రంగారెడ్డి, వెంకటేష్, మహాదేవ్ , వీరేష్, రంగస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు గారు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో బాసు హనుమంతు నాయుడు గారు పాల్గొని,కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీస్సులను పొందారు.....

అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని,గ్రామ నాయకులు, శాలువాతో ఘనంగా సత్కరించారు....

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది



**మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు గద్వాల నియోజకవర్గం

మల్దకల్ మండలం పరిధిలోని నీలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

.మల్దకల్ మండలం పరిధిలో సద్దలోని పల్లి గ్రామంలో పద్మమ్మ ఌ/శీ కృష్ణయ్య లిలిమంజూరు కావడం జరిగినది ఎల్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రాజశేఖర్, మరియు గోవిందు ఇళ్లను

తాటికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు దేవరాజు మరియు రమేష్ లకు

నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం గారికి మంత్రి గారికి మా ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ్రూజా చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచులు తుమ్ కృష్ణారెడ్డి, వినోద్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు చక్రధర్ రెడ్డి , మైలగడ్డ చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటన్న, భాను ప్రకాష్ రెడ్డి, రామకృష్ణ, రాంగోపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర

**కోలాటాలు, ప్రత్యేక పూజలతో అమ్మవారికి భక్తుల మొక్కులు**

**సి కె న్యూస్ ప్రతినిధి, ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 05 2026:** అత్యంత పవిత్రమైన, ఆరాధ్య దైవంగా భక్తులు కొలిచే శ్రీ గంగమ్మ తల్లి జాతరను ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ కృష్ణుని భార్య సత్యభామ అంశగా, మరికొందరు పార్వతీ దేవి అవతారంగా భావించే గంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

జాతర సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందుతూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. జాతర ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడింది.

ఈ సందర్భంగా సంప్రదాయ డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, భక్తుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోతలు, జానపద కళారూపాల ప్రదర్శనలు, భక్తుల హారతులు, అమ్మవారి



నామస్మరణతో జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. శాంతియుత వాతావరణంలో జాతర ఘనంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చీటి ముత్తయ్య, బిక్షపతి, నరసింహారావు, కళ్యాణ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్, బ్రహ్మం, మురళీకృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొని జాతర విజయవంతానికి కృషి చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

# టేకులగూడెంలో గుడుంబా పట్టివేత

- బస్సులో గుడుంబా రవాణా
- చోద్యం చూస్తున్న ఎక్సైంజ్ డిపార్ట్మెంట్
- చాకచక్యంగా పట్టుకున్న పేరూరు ఎస్సై

**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

గుడుంబా రవాణాకి కాదు ఏది అనర్హం అన్నట్టు పట్టపగలు బస్సులో గుడుంబాను రవాణా తలిస్తూ పట్టుబడినటువంటి ఉదాంతం టేకులగూడెంలో జరిగింది దీనికి సంబంధించిన వివరాలు పేరూరు ఎస్సై మీడియాకు ఏ విధంగా తెలియజేశారు...

అధికారుల ఉత్తర్వుల మేరకు పేరూరు ఎస్సై జీ.కృష్ణప్రసాద్ తన సిబ్బందితో టేకులగూడెం గ్రామ శివారులో జాతీయ రహదారి 163 రోడ్డు పైన వాహనాలు తనిఖీ తనిఖీ చేస్తుండగా ఛత్తీస్ ఘడ్ వైపు నుండి టేకులగూడెం వైపు వస్తున్న సిజి17కేఎస్-7002 బస్సు పోలీస్ తనిఖీలను చూసి కొంత దూరములో ఆపి అనుమాన స్పదంగా కనబడడముతో వెంటనే ఎస్సై జి.కృష్ణప్రసాద్ తన సిబ్బందితో బస్సు వద్దకు వెళ్లి బస్సులో తనిఖీ చేయగా బస్సు డిక్కీలో మూడు బస్తాలలో ప్యాక్ చేసి ప్రభుత్వం చే నిషేధించబడిన గుడుంబా కనిపించింది.

ఇట్టి గుడంబాను పరిశీలించి చూడగా 210 లీటర్లు కలదు,ఇట్టి గుడాంబా విలువ సుమారు 84,000 గా ఉంటుంది అని తెలిపారు.ఇట్టి నిషేధిత గుడంబాను ఛత్తీస్ ఘడ్ నుండి గుడుంబాను తరలిస్తున్న వారి వివరాలను ఈ విధంగా తెలియజేశారు

1. జనగామ రమణ భర్త పేరు: వెంకటి 43సంశ్రీశ్రీలు కులం :నేతకాని ధర్మారం గ్రామం,

2. కావేరి జయ, భర్త పేరు సమ్మయ్య, 37 సంవత్సరాలు, అయ్యవారిపేట గ్రామం వారుగా గుర్తించారు. వారిని విచారించగ బస్సు డ్రైవర్ ఉమేష్ కుమార్ యాదవ్ మరియు క్లినర్ రమేష్ గౌడ్ ల సహాయముతో తరలిస్తున్నారని విచారణలో తెలియడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఈ సందర్భంగా పేరూరు ఎస్ఐ జీ.కృష్ణప్రసాద్ గారు మాట్లాడుతూ గుడుంబా తయారు చేసిన లేదా దాన్ని రవాణా చేసిన వారు ఎవ్వరిని వొదిలే ప్రసక్తి లేదని చట్ట పరంగా చర్యలు కఠినంగా ఉంటాయి అని అక్రమ కార్య కలపాలకు పాల్పడ వద్దని హెచ్చరించారు. ఇట్టి గుడంబాను తరలిస్తున్న వారికి సహకరించిన అట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసుకొని బస్సు తో పాటు గుడుంబని స్వాధీన పరుచుకొని దర్యాప్తు ప్రారంభించనైనదని పేరూరు ఎస్సై జి కృష్ణప్రసాద్ తెలిపారు.




## రెండు బండ్ల గిరక పోటీలను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు గారు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**

ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఎల్లందొడ్డి గ్రామంలో శ్రీశ్రీ ఆంజనేయ స్వామి జాతర మరియు ఏరువాక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన రెండు బండ్ల గిరక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై,కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు.....

అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని గ్రామ సర్పంచు,పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.....

అంతక ముందు,?శ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి రథోత్సవానికి కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

గ్రామ ప్రజలందరికీ శ్రీశ్రీ ఆంజనేయ స్వామి జాతర ఌ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు...

గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి జాతరను ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.గ్రామంలో జాతర సందర్భంగా ప్రతి ఇంట్లో పండగ వాతావరణం నెలకొందని అని అన్నారు...

శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో , పాడిపంటలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు....

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు సుజాత, రాజు నాయుడు,ఉప సర్పంచు నరసింహులు,మోహన్,వెంకటేష్ నాయుడు, బజారి,శ్రీరాములు,తిమ్మప్ప గౌడ్,అమరేశ్, పూజారి నరసింహులు,రాము, వీరేష్, సోమయ్య,నాగరాజు,ఆంజనేయులు, రాము, ప్రహ్లాద్, ఈరన్న, శ్రీనివాస్,రవి,తిమ్మప్ప, మోహన్, భాస్కర్,రామకృష్ణ,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ఆసియన్ క్యాడెట్ జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ పూర్వ విద్యార్థి

**సి కే న్యూస్** అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థి మొత్తం హర్షవర్ధన్ (-60 కేజీల విభాగం) జూలై 16, 17 తేదీలలో జోర్డాన్‌లో జరగనున్న ఆసియన్ క్యాడెట్ జూడో ఛాంపియన్‌షిప్‌లో మన జాతీయ జట్టుకు ఎంపికయ్యారు హర్షవర్ధన్ తన జూడో క్రీడా ప్రస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల, ఆదిలాబాద్ లో ప్రారంభించి, 8 సంవత్సరాల పాటు ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన శిక్షణ పొందాడు.తన కఠోర శ్రమ, క్రమశిక్షణ, అంకితభావం ఫలితంగా గత సంవత్సరం నుండి సాా× సెంటర్, భోపాల్ లో ఉన్నత స్థాయి శిక్షణ పొందే అవకాశం సాధించుకొని, ప్రస్తుతం మరింత మెరుగైన ప్రదర్శన కోసం అక్కడ శిక్షణ కొనసాగిస్తున్నాడు జూడో క్రీడలో తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించబోతున్న మొట్టమొదటి క్రీడాకారుడు హర్షవర్ధన్ కావడం విశేషం. ఇది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌కే కాకుండా, తెలంగాణ జూడో చరిత్రలో కూడా ఒక చిరస్మరణీయమైన మైలురాయి.హర్షవర్ధన్ ను స్పోర్ట్స్ స్కూల్ కోచ్ నంగనూరి రాజు ప్రత్యేక శిక్షణతో తీర్చిదిద్దాడు హర్షవర్ధన్ సాధించిన ఈ విజయం అతనికే పరిమితం కాకుండా, స్పోర్ట్స్ స్కూళ్ళ లో శిక్షణ పొందుతున్న రాబోయే క్రీడాకారులకు, వారి తల్లిదండ్రులకు, మొత్తం క్రీడా కుటుంబానికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.ఒక అంతర్జాతీయ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే స్థాయికి ఎదగడం నిజంగా స్పోర్ట్స్ స్కూళ్ళ విద్యార్థులందరికీ గర్వకారణం.హర్షవర్ధన్ ఆసియన్ క్యాడెట్ జూడో ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసి, దేశానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోనీ బాలాదేవిలు ఆకాంక్షించారు. హర్షవర్ధన్ అతని కోచ్ నంగనూరి రాజుకు వారు అభినందనలు తెలియజేశారు.




# పొతంశెట్టిపల్లిలో ఆటో బైక్ ఢీ.. ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు



**పోతంశెట్టిపల్లి హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ఆటో బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.**

**సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్** మెదక్ జిల్లాకొల్చారం మండలం పోతంశెట్టిపల్లి హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ఆటో బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోతంశెట్టిపల్లి గ్రామంలో నుంచి వేగంగా మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారిపైకి దూసుకు వచ్చిన మోటార్ సైకిల్ ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మెదక్ కు చెందిన నాగరాజు పటాన్చెరుకు చెందిన సాయి లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే 108 అంబులెన్స్ సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## దండు శంకరమ్మ కి బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు



**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన దండు శంకరమ్మకి బియ్యం,మరియు డబ్బులు అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుండి పింఛన్ రాక కూరగాయలకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతూ మాతో తమ ఆవేదన చెప్పింది మాకు తోచిన సహాయంగా డబ్బులు బియ్యం అందజేశాము అని తెలిపారు.

# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి

- బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న
- అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం
- భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి



**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి :** జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# ‘కల్లూరులోనే పుట్టి పెరిగా.. ఈ మట్టి రుణం తీర్చుకుంటా’

- పాలేరు ఎమ్మెల్యేనైనా సత్తుపల్లి నా సొంత ఇల్లే
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రూ.15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో కలిసి విస్తృత పర్యటన



**సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు :** “నేను కల్లూరు మండలంలోనే పుట్టి పెరిగిన వ్యక్తిని. ఈ మట్టితో, ఇక్కడి ప్రజలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. ప్రస్తుతం పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ.. సత్తుపల్లి నియోజకవర్గం ఎప్పటికీ నా సొంత ఇల్లే” అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. కల్లూరు మండలంలో సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు కీలక మౌలిక వసతుల పనులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తనను ఆదరించిన సొంత గడ్డ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. కల్లూరు కొత్త మున్సిపాలిటీగా మారిన నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు కేటాయించి సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే ఆగిపోమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

**- సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేళ్ల కాలంలోనే సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీలనే కాకుండా, చెప్పని ఎన్నో ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని, మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇల్లు అందిస్తామన్నారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన కొత్త రేషన్ కార్డుల జారీని పునరుద్ధరించామని, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీతో పాటు ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

**- ఖాతాల్లో రైతు భరోసా.. మహిళలకు లక్ష్మీకటాక్షం**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, తాజాగా ‘రైతు భరోసా’ కింద తొలి విడతగా అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.6 వేల చొప్పున జమ చేయడం ప్రారంభమైందని మంత్రి వెల్లడించారు. రైతుల మొబైల్ ఫోన్లకు ‘టిగ్..టిగ్’ అంటూ మెసేజ్‌లు రావడం మొదలైందని, రాబోయే రెండు మూడు రోజుల్లో అర్హులైన ప్రతి రైతుకూ నిధులు అందుతాయన్నారు. సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాకు రూ.500 ప్రోత్సాహకం ఇస్తూ.. పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

**- రూ.15 కోట్లతో మౌలిక వసతుల కల్పన**

మండల పరిధిలో రూ.15 కోట్ల వ్యయంతో పలు ప్రతిష్టాత్మక పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద ఖమ్మం - అశ్వరావుపేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులను రూ.8.60 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. అలాగే లోకవరం - పెనుబల్లి రహదారిపై రూ.6.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు, చిన్నకోరుకొండ - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారుల మధ్య రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టే లింక్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు నగరాభివృద్ధిలో భాగంగా కల్లూరు ప్రధాన రహదారిలో రూ.93 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న స్టామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) పనులను కూడా అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు జోనల్ ఇంచార్జ్ బందేల నాగార్జున,నాగసూరా రెడ్డి ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో నూతన కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొని అందరూ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా కొత్తపల్లి బసవయ్యను, ఉపాధ్యక్షుడిగా నారపోగు మల్లికార్జున రావు, కార్యదర్శులు గా మణికల వెంకటేశ్వర్లు, ఆవుల లింగయ్య, పోలూరి పుల్లారావు, బూర వెంకట్రావు, షైక్ హుస్సేన్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల పానకాలరావు,వేగ్గళం పాండురంగ చారి,కాటమనేని పుల్లయ్య జాల శ్రీనివాసరావు,కాంపాటి వెంకటేశ్వర్లు,నారపోగు యాకోబు,నారపోగు వెంకటేశ్వర్లు,బయ్యన నారాయణ, ఆళ్ల మాధవరావు,పోలూరి శ్రీనివాసరావు,తోటకూరి నాగేశ్వరావు, ఆళ్ల అజయ్,బ్రహ్మం, వీరబాబు, చేబ్రోలు నాగేశ్వరావు , నారపోగు కోటయ్య, జాన్ సామేలు,రాగ వెంకట్రావు,పూర్ణ, గోపి,బాబురావు,పణితి గోపి, పణితి కొండలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## బస్వాపురంలో ముమ్మరంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని బస్వాపురంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సా×=) కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల సా×= ఇన్‌చార్జ్ తిరుపతి యాదయ్య, జోనల్ ఇన్‌చార్జులు ఆలస్యం బసవయ్య, ఎస్.కే. కాసిం, కుక్కల వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఓటర్ మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, బీఎల్‌ఓలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెంట గౌడ్ సూఫీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్ :** మెదక్ జిల్లాకొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో డాక్టర్ పెంటాగౌడ్ సూఫీ హాస్పిటల్ సహకారంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 200 మందికి ఉచితంగా ఓపి మరియు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైనటు వంటి మందులు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ డాక్టర్ పెంటా గౌడ్ సుఫీ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ఉప సర్పంచ్ గుండు నాని వార్డు మెంబర్లు హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఓవరాల్ చాంపియన్‌గా తెలంగాణ




**సి కే న్యూస్ ప్రతినిధి :** విశాఖపట్నంలో నిర్వహించిన అస్మిత సౌత్ జోన్ కానోయిా స్ప్రింట్ ఛాంపియన్‌షిప్‌లో సబ్ జూనియర్ బాలికల విభాగంలో తెలంగాణ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది.

తెలంగాణ జట్టు మొత్తం మూడు బంగారు, మూడు వెండి, ఏడు కాంస్య పతకాలను సాధించి ఈ ఘనతను సొంతం చేసుకుంది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కయాకింగ్--కానోయింగ్ కోచ్ పులి రామకృష్ణ ఆధ్వర్యంలో క్రీడాకారిణులు చందనా, స్రవంతి, సింధు, దివ్యశ్రీ, అవంతిక, నివేదిత, బిందు, జస్విక, రేఖ, అనూష, నాగేశ్వరి, పి. శ్రీవల్లి, ఎం.కే. నిషి తమ ప్రతిభతో పతకాలను గెలుచుకుని తెలంగాణకు కీర్తి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా విజేతలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




సి కె న్యూస్ ప్రతినిధి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రతిష్టాత్మకంగా జరిగిన 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభకు లక్షలాదిగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలు హాజరయ్యారు.సంస్కృతిక కార్యక్రమాలు,ఒగ్గు కథలు,బీసీల బతుకులపై నాటికి సభకు,నృత్యాలు సభకు హాజరైన ప్రజలను ఉత్తేజపరిచాయి... ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న అధికార ఆధిపత్య కులాలపై నిప్పులు చెరిగారు. దశాబ్దాలుగా తెలంగాణను ఏలుతున్న దొరల పరిపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన సమరశంఖం పూరించారు. ఒక జర్నలిస్టు కోణంలో ఈ సభలో మల్లన్న ప్రస్తావించిన సంచలన విషయాలు అక్కడున్న ప్రజలను ఆశ్చర్యానికి గురిచేశాయి.

- ◆ ఆకట్టుకున్న బెల్లి లలిత,మరోజు వీరన్న,సాంబశివుడు స్పీచ్...
- ◆ ఇక రెడ్లకు,వెలమలకు కౌంట్ డౌన్ స్టార్ట్
- ◆ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి...
- ◆ మాజీ మావోయిస్టు పిట్టల శంకర్ సైతం చేరిక

## సర్జికల్ స్ట్రైక్ 59' - కౌంట్‌డౌన్ షురూ!

రాష్ట్రంలో ఉన్న 59 మంది రెడ్డి, వెలమ, కమ్మ ఎమ్మెల్యేలను రాజకీయంగా బొందపెట్టేందుకు భువనగిరి వేదికగా 'సర్జికల్ స్ట్రైక్ 59' అనే బృహత్తర ఆపరేషన్‌ను మల్లన్న ప్రారంభించారు. సరిగ్గా 884 రోజుల 5 గంటల 2 నిమిషాల 43 సెకండ్లలో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కాబోతున్నాడని సభావేదికపై కౌంట్‌డౌన్ టైమర్ ఆన్ చేశారు. నల్గొండ జిల్లాలోని రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులను ఇకపై అసెంబ్లీ గేటు కూడా దాటనివ్వబోమని ఆయన మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**బీసీల భూములను రెడ్లు గుంజుకున్నారు!**

1948లో నిజాం నవాబు తెలంగాణలోని భూములను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాసిస్తూ ఒక కాగితం ఇచ్చి వెళితే, అప్పటి రెవెన్యూ మంత్రి కొండా వెంకట రంగారెడ్డి (ప్రస్తుత ఎంపీ చేవెళ్ల విశ్వేశ్వర్ రెడ్డి తాత) ఆ కాగితాలను చింపేసి దాచిపెట్టారని, ఆ భూములను దొరల పేర్ల మీదకు మార్చారని మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. పి.వి. నరసింహారావు ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు రెడ్లు అడ్డుకుంటే, ముదిరాజ్ బిడ్డ జగన్నాథరావు ఆ బిల్లు పాస్ చేయించారని గుర్తుచేశారు. దొరల చేతుల్లో ఉన్న ఆ పురంబోకు, ఇనాం భూములను గుంజుకొని తిరిగి పేదలకు పంచడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమన్నారు.

అంతకు ముందు సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు దేవల్ల సమ్మయ్య, వీదీ పార్టీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్,ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి,సభ కోసం అమెరియా నుండి వచ్చిన వెంకట మారోజు మాట్లాడారు...

ఈ సంధర్బంగా సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగాల్లో,వ్యాపారాల్లో బీసీలు వెనకబడి పోవడానికి కారణం రాజ్యాధికారం లేకపోవడమే అని అన్నారు.బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే బీసీల బ్రతుకులు మారుతాయని,యువతకు సరైన ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అధికారంలోకిచ్చిన వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులను మోసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అగ్రవర్ణ పార్టీలను ఇక బీసీలు నమ్మకూడదని బీసీలు బీసీ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

వీదీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ బీసీల కోసం మల్లన్న ఏర్పాటు చేసిన పార్టీతో మా ఎవ్ పార్టీ కలిసి పని చేస్తుందని,ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.2028లో బీసీల ప్రతినిధిగా మల్లన్న ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు.

ప్రభుత్వ డాక్టర్ గా చేస్తూ బీసీల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్న వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు డాక్టర్ బిక్షపతి అన్నారు.ఈ సందర్భంగా సభ వేదిక నుండి తన రాజీనామా ప్రకటించి పార్టీలో చేరారు..బీసీల కోసం నిరంతరం కోట్లాడుతున్న మల్లన్నకు తోడుగా బీసీ రాజ్యం స్థాపన చేసే వరకు ఆయన వెంట నా ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు...

## అమరుల స్పూర్తి.. ఎన్ఆర్ఐల మద్దతు

ఈ చారిత్రక సభ కోసం అమెరికా నుంచి వెంకట్ మహారాజ్ లాంటి ఎన్ఆర్ఐలు వచ్చారని, అగ్రవర్ణాల లాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎన్ఆర్ఐలు కూడా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భువనగిరిలో 17 ముక్కలుగా దారుణ హత్యకు గురైన బెల్లి లలితక్క, కోనపురి సాంబశివుడు, మారోజు వీరన్న, గద్దరన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీల పోరాట స్ఫూర్తిని ఈ సభలో మల్లన్న గుర్తుచేస్తూ, వారి గొంతులతో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సభికులకు సందేశాలను వినిపించారు.

**అనంతరం మల్లన్న మాట్లాడుతూ...**

**బీసీల జనాభా ఎంత? దొరల సీట్లు ఎన్ని?**

తెలంగాణలో 3 కోట్ల 54 లక్షల బీసీ జనాభా ఉంటే, కేవలం 42 వేలు ఉన్న వెలమలు, 17 లక్షలు ఉన్న రెడ్లు ముఖ్యమంత్రి పీఠాలు, మంత్రి పదవులు అనుభవిస్తున్నారని మల్లన్న గణాంకాలతో సహా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గజ్వేల్‌లో 481 మంది వెలమలు ఉంటే ఆ కులం వ్యక్తి సీఎం అవుతున్నాడని, సిద్దిపేటలో 403 ఓట్లు, సిర్పూర్ కాగజ్‌నగర్‌లో 101 ఓట్లు ఉన్న వెలమలు ఎమ్మెల్యేలు అవుతున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో 30 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌లు మాత్రం మంత్రి పదవి కోసం దశాబ్దాలుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

## బీసీ ఉద్యమంలోకి మేధావులు, మాజీ నక్సలైట్లు

మన బిడ్డలకు 42% ఉద్యోగాలు రావాలని మల్లన్న డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం సాధించే ఉద్యమం కోసం డాక్టర్ భిక్షపతి తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్నతో కలిసి రావడం ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, మాజీ మావోయిస్టు నేత పిట్టల శంకరన్న, మంత్రి సీతక్క కంటే సీనియర్ నక్సలైట్ అయిన పటేల్ వనజమ్మ అడవిని వదిలి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రకటించారు.

## రాయగిరి రైతులకు భరోసా.. దొరలకు హెచ్చరిక

మునుగోడు, భువనగిరి, నల్గొండ, నిర్మల్, కొడంగల్ వంటి పలు నియోజకవర్గాల్లో 59 ఏళ్లుగా రెడ్లే ఎమ్మెల్యేలు అవుతున్నారని, 2028లో ఆయా స్థానాల్లో బీసీ (యాదవ, గౌడ, ముదిరాజ్, పద్మశాలి) బిడ్డలే ఎమ్మెల్యేలు అవుతారని ఆయన స్పష్టం చేశారు. కన్నీళ్లు పెడుతున్న రాయగిరి రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొరలు మర్యాదగా తప్పుకుంటే సరే, లేదంటే వారిని మెడలు పట్టి బయటికి గెంటుతామని హెచ్చరిస్తూ, రాబోయే ఎన్నికల తర్వాత అసెంబ్లీని బీసీ బిడ్డలతో నింపుతామని స్పష్టం చేశారు. ఈ సభ బీసీల ఆత్మగౌరవ పోరాటానికి నాందిగా నిలిచిందని,రాబోయే రోజుల్లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఇక రెడ్లకు, వెలమలకు కౌంట్ డౌన్ స్టార్ట్ | భువనగిరి సభకు లక్షలాడ్ మంది హాజరు | బీసీ రాజ్యం స్థాపనే లక్ష్యం తెలంగాణ రాజ్యాధికార పార్టీ